# వృద్ధార్చన

(ఖండకావ్యం)

డా.డి. విజయ్ భాస్కర్

వృద్ధార్చన (ఖండకావ్యం)
***Dr.D. Vijay Bhaskar***

*First Edition* :
September, 2021

*Cover Design :*
*A. Giridhar*

*Published by :*

*Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
srisriprinters.vja@gmail.com
Cell : 9490634849

Rs :

# 1

సీ. లోకానుభవమున లోతైనవాడును
కార్చిన కన్నీటి కథలు చెప్పు
అనుభవ బుద్ధుడు, ఆదర్శ జీవన
సంపన్న సంయోగ సాధకుడును
నెరసిన తలయందు మెరిసిన వెల్గులు
దాల్చిన గంభీర దార్మికుడు
కనిపించు ప్రతి ఇంట గణనీయ బాధ్యతల్
మూపున మోసిన ముసలి ఒకడు

గీ. తిన్నవాటిని జూచియు తినగలేక
వినగ బుద్ధి కలుగ చెప్పు ఘనులు లేక
ఈనడింపులే ఇంపైన ఊనలనుచు
ఒంటి బిగువులు పోయిన ఇంటి వెలుగు

## 2

సీ. ధార్మిక సూత్రము, దాంపత్య మార్గము
వెలసిన గూటికి వెన్నుబాము
రాబందు లేవియు రాకుండా ఇంటిని
తగురీతి కాపాడు తల్లి కోడి
కపటపు టెత్తులు కన్నెత్తి జూడగ
రానివ్వనియని రక్ష రేకు
సంసార క్షేత్రాన సాగుకి లాగినా
దుఃఖపు పంటకు దుక్కిటెద్దు

గీ. ఇన్ని తెరగుల బరువులు నన్ని మోసి
తన బలమును భాగ్యము తనువు నిచ్చి
ఇడుము లెన్నియో భరించి ఇంటి ముందు
కనక కలబోసి కూర్చున్న కష్ట సుఖము

## 3

సీ. ఒక కంట కోపమ్ము ఒక కంట రోషమ్ము
ఒక చేత మీసమ్ము మెలిక ద్రిప్పి
ఒక మాట గర్జన ఒక మాట తర్జన
మాటలే హుంకారమయ్యే తనవి
ఒకసారి పిడుగులై ఒకసారి గొడుగులై
తనపర భేదమ్ము తరచి చూసి
స్వస్వరరూప నిఖిల సత్వ సాధనమును
వర్ణించి విహరించే వయసులోన

గీ. ఇంత గంభీర రూపుడవు ఇప్పుడు అతడు
పొదుగు పిండిన కుండలపై ఒదుగు నురుగు
చిగురు కుట్టిన మడతల మరక చొక్క
అట్ట చిరిగిన పొత్తంపు పొట్ట బొమ్మ

## 4

సీ. ముదసలి చర్మపు ముడతల మధ్యన
మూల్గుతూ దాగిన ముచ్చటలవి
తిరిగి రానే రాని తియ్యని బాల్యము
జివ్వున లాగిన యవ్వనమ్ము
దేవుడు లేడని ధిక్కార వాదము
జగమే నిజమని జరిగే రగడ
గర్వము తాకెను గగనపుటంచులు
అభిజాత్య మెరుగని అడ్డు అదుపు

గీ. ఆస్తి నాస్తికత్వము లంతరించి
గొప్ప అద్వైత భావ గోచరించి
బ్రతికి చేయగ లేదని భావమిచ్చి
మట్టి పొరలపై మరులగు మనిషి అతడు

## 5

సీ. కడుపున పండిన కాననీ నలుసుని
కంటికి రెప్పలా కాచినారు
పుట్టిన తోడుని పున్నమి రేడని
ఇంటికి దీపంగ ఎంచినారు
బుడిబుడి అడుగుల బుడతగ ఏడ్వగా
ఒడిలోన ఊయల లూపినారు
బాల్యపు చేష్టలు భాగవత్కథలని
కన్నయ్య నందున కాంచనారు

గీ. మెరుపు యవ్వన ప్రాయంపు మేని ధగలు
వలపు పుట్టించి త్రోడిన ఒంటి సొగసు
ఏడకేసినో వదలంత ఎండగట్టి
రొయ తనువెల్ల కురిసెను రోగవృష్టి

## 6

సీ. మృణ్మయ ధాతువులణువుల వలనల్లి
రూపురేఖా పట రూపమిచ్చు
నీరము తనదు సారము నలదశ
ప్రవహించు శీలత పల్లవించు
ధగ ధగా తీక్షణవ్ ధరణిపై చూడంగ
అగుపించు మనిషిన అగ్నిజ్వాల
వెర్రిగా తిరుగుతూ వెతికి నీవరకొచ్చి
వాయువు ఆటాడి ఆయువయ్యే

గీ. నాల్గు భూతములాటలో నడిచె బ్రతుకు
పంచ మాతృక చేరంగా పయనమిపుడు
మరుగున పడియున్న మనసది
మాట విప్పి చెప్పుతున్నది మనిషి గొప్పదనము

# 7

సీ. మానవ దేహము మార్మిక గృహమట
చక్ర సంచరమందు జరుగునెప్పుడు
ఇంద్రియ లౌల్యము నెంతయోదీరంగ
దివ్యత్వ సాధన దిగువకేగె
అంగాంగ సంపద శృంగ భంగము కాగా
వయసంత చేజారి వగచునిపుడు
తీరని తపనలు దీటుగా యుండగా
చేతన సమసిన సాధురూపు

గీ. వ్యక్త రూపము భుక్తమై శక్తి పోయె
విజ్ఞాన సంపదలుప్తమై నష్ట పుచ్చే
ఎన్ని మధువు లెన్ని సుధలు ఏమి ఫలము
చేష్టలుడిగిన నిష్ఠుర భ్రష్టయోగి

## 8

సీ. మానవ ఇతిహాస మర్మమేదొ తెలియ
బ్రతుకిచ్చి పంపెను బ్రహ్మ భువికి
వ్యాకుల మొందక వ్యవహార ధర్మము
నీడేర్చ విష్ణువే యిచ్చె నేర్పు
ముగియంగ జన్మము ముందుగా నేతెంచె
ఇష్టమే కానట్టి ఈశు నాజ్ఞ
ముప్పొచ్చు సూచన ముందుగా లేకుండ
ముగియబోదెన్నడీ ముద్దు బ్రతుకు

గీ. తిన్న అన్నము విషముగ తీరు మారి
భోగ మాధుర్య వర్ణిత త్యాగ ధనుడు
తనువునంటిన వ్యాధుల తగవు తెలిసి
దగ్ధ శయ్యపై శయ నించు ధన్య జీవి.

# 9

సీ.	నగుబాటు కాకుండ నడవడి నేర్చుకొ
మ్మటంచు మెత్తగా మంద లించు
మగ జాతి ధీటుగా మనవరాళ్లూపెట్టు
పోరాట పటిమకు పొంగి పోవు
కుల మత భేదముల్ కూల్చగ స్నేహంబు
సంఘ సఖ్యత కూర్చు సరళి జెప్పు
వాదాలు లోకాన వర్ధిల్లి జనులలో
తెచ్చెడి మార్పులు తెలియ జెప్పు

గీ.	వివిధ సాహిత్య రూపాలు విశద పరచి
శుద్ధ వేదాంత సిద్ధాంత బుద్ధి నేర్పి
లోక రీతులు నీతుల లోతు తెలుపు
తాత రూపున వెలసిన తాత్వి కుండు

# 10

సీ. సర్వము తనదను సంబర మందగ
ఇంటిల్లిపాదికి కంటి రెప్ప;
వంచిన విల్లులా వంగి నిలుచు నట్టి
నారిని బోలిన నారి యామె
వంటింటి సూత్రము నొంట పట్టించి కొ
నిసకల రుచులకు నిలయ మాయె;
తానున్న చోటెల్ల తనరారు నింపులు
గులికెడి హాస్యంపు పలుకు తోడ

గీ. నర్మ మర్మమెరుగునట్టి నాతి తోడ
సాటి వచ్చునే పురుషుడే పాటియైన
యనుచు ఆధిక్య భావమెల్లడగి పోవ
వెతల మునిగి తల్లడిలుగా వృద్ధుడెపుడు

## 11

సీ. నవరసముల నవనవలాడు జీవన
నాటకరంగాన నటన తనది;
తాను లేని ఘటన, తనకు తెలియని సం
భాషణల్ రాయునా బ్రహ్మ అయిన
పాత్రల మోహరింపు గాత్రంపు సంధింపు
మితిమీరి సాగునా మించి తనను;
రూపకర్త యతడు; రూపకాంతర దృశ్య,
రసరమ్య ఘట్టాల రచన తనది

గీ. ఎపుడు మార్పుల లోనగు ఇట్టి కథను
పరిధి దాటుచు పెరిగెలే పాత్ర నటన;
మెచ్చు దర్శక ప్రతిభయె పెచ్చు మీరె;
ముసలియై మూల కథకుండు మూల బడియె!

## 12

సీ. వృక్షమై ఎదగగా పక్షులు వాలుచు
భక్షించి ఫలములు బ్రతుకు చుండె
కూర్చొని కూయంగ కొమ్మలు వాడెను
పిచ్చుకపాటిది పిట్టలేదు
గట్టులనిండుగ నీటి కళకళ చూసి
చేపలు కప్పలు చేరవ చ్చె
ఎండిన చెరువుకు ఎండ్రిక సైతము
నెగ బ్రాక దెప్పుడు, ఎంత వింత ?

గీ. బలిమి ప్రాయంపు శాఖలు వెలసినాడు
నిండు జీవ సత్త్వధారలు నిలిచెనాడు
వెలిగి ప్రాభవ జ్యోతులు మలిగినేడు
నిజము నెర్రలు పడినట్టి నీటిచెట్టు

# 13

సీ. మృణ్మయ ధాతువుల్ మెరపు కాంతులొలయ
రూపరేఖాన్విత రోచి యెసగ
నీరము తనదు సారము నలదగ
ప్రవహించు శీలత పల్లవించు
ధగ ధగ తీక్షణ ల్ ధరణి పై చూడంగ
నగుపించు మనుజునం దగ్నిజ్వాల
వెర్రిగా తిరుగుచు వెదకి నీకడ వాలి
వాయువుతో నాడ ఆయువయ్యె

గీ. నాల్గు భూతాల ఆటలో నడచె బ్రతుకు
పంచ మాతృక నొందంగ పయనమిపుడు
మారు జన్మముందనగ నె మదికి శాంతి
ఇంత ప్రాచుర్య ప్రకటన ఎంత నిజమొ

## 14

సీ. పాత ముచ్చట్లు పలుకుట లో దిట్ట
చితికి చివికినవి వెతికి తెచ్చు,
ఎవరున్నను సరియె ఏ వెఱపు గొనక
గుప్త విషయముల గుట్టు విప్పు
విననట్టి మాటలు విన్నట్టు లూహించి
వింత గ వాదించి వివర మడుగు
నలుగురు కూర్చొని నవ్వుచుండిన చాలు
తన గూర్చియే యంచు తగువులాడు

గీ. దూర బంధువుల గురుతు లారసి గను
చేసి తీరని అప్పుల చెప్పు చుండు
తరలి పోతున్న వారిని తలచు కొనుచు
నాకు రాకున్న దేమని నటన జేయు

## 15

సీ. జీవిత మంతయు ఠీవిగా బ్రతికిన
దర్పమెల్ల చెదరు తరుణముండు;
కాయము కళకళ కాంతుల మెరయగ
కనబడు కండలు కరుగ నుండు
ఆర్జన చేసిన ఆస్తుల మొత్తము
అజపజ లేకుండ ఆవిరగును
ఎన్ని మార్పులు మేన ఎంత వచ్చిన గాని
వార్ధక్య భావన వచ్చు టేది ?

గీ. వర్త మానపు విలువల వక్ర దృష్టి
మరలి రాలేని గతకాల మంద భజన
ఆధునిక భావ ధారల నడ్డు గొనగ
వచ్చు వార్ధక్య ముసలమ్ము వయసు మీరి.

## 16

సీ. మనసార ప్రేమించి మనువాడి తనతోడి
హాయిగా పొందులు అనుభవించి
సంతాన ప్రాప్తితో సంతోష సుఖమంద;
పిల్లల పెంపులు విందు గూర్చె;
కళ్లెదుటన్ సంతు కడు వృద్ధి సాధింప
సంతృప్తి పొలిమేర సందడింప
ఇద్దరమొక చోట ఇబ్బంది యేలని
పండు కోసి నటుల పంచు కొనిరి

గీ. సుఖములకు లోటు యేనాడు సుంత లేదు
ద్విపద నందొక పాదమున్ విపద పరుచ
పూని యే కవి ఈ కైత పూర్తి సేయు
ఒంటి ఎద్దు బండి నైతి జంట బాసి.

## 17

సీ. పుత్రుడు పెళ్లితో మిత్రుడయ్యె తనకు
కోడలి రాకతో కొంత తగ్గి
అప్రతి హత ముగ అధికార దర్పము
ముకిలించి మన్నింపు ముగిసి పోయె
తోడున్న ఇల్లా ల్ని తోడ్కొని పోవంగ
మర్యాద మమతలు మాట వరుస
పరువుకు పాడి యే పదవుల విరమణ
భయమేల కనిపించు బయట ఇంట

గీ. విశ్వ రూపమై వెలు గొంది విరియు ప్రభలు
కాల క్రతువు కి సమిధ లై కాలి పోయె
గొప్ప వారికీ దుర్ధ శ తప్ప లేదు
వార్ధకము జీవి అనుభూతి వరుస క్రమము

## 18

సీ. మోకాళ్ళ నొప్పులు మొదలంట నరికిన
ప్రానుగ మనుజుని మార్చె తుదకు;
కండల తీపులు, కళ్లకు వాపులు
నుబ్బస రోగ ము నురుకు బెరుకు;
గ్రుక్కెడు మింగడు, గుండెకు వ్యాధిగా!
నిండుగ సిరలను నిలచె క్రొవ్వు
దంతము లూడెను దవడలు స్రుక్కెను
ఎప్పుడు పోవునో ముప్పు మీరి

గీ1. బువ్వ తినిపించు గారాల అవ్వ బ్రతిమ
లాడి, పాత కథల చెప్పి పాడి కొలది
గజ్జి పట్టిన ఒళ్లంత కడుగు రోజు
మలము మూత్రపు వస్త్రాల మార్చి తొడుగు

గీ2. చంటి బిడ్డ గ తలపోసి వెంట నుండి
రెప్ప వేయక కాపాడి రేయి పవలు
ఋణము తీర్చుకొనగ కొస క్షణము వరకు
కోరి సేవించు కూతురో? కొడుకొ? కనగ!

## 19

సీ. చెవినిల్లు కట్టుచు చెప్పిన వినలేదు
దొరకొనె కత్తిని దొరల కొరకు
చేయంగ పను లెన్నొ చేతిలో నుండగ
హంతక వృత్తినే ఆశ్రయించె
వర్గకక్షలలోన వరస హత్యలతోడ
బ్రతుకెల్ల చెడి చట్టు బండలాయె
ముగ్గురు బిడ్డలు, ముసలియాలును తల
చెడినట్టి కోడలు చేటు కొంప

గీ. చేతి కందిన కొడుకును చెల్లి పోగ
పటిమచెడినట్టి ఈ పెద్ద వయసునందు
క్రూర కీచక మూకలు దూరు చుండ
ఇంటి మానమ్ము కాపాడ నెవడు దిక్కు?

## 20

సీ. జన్మము కల్గెను జననీ జనకుల ప్ర
కృతి విధేయగతి సాకృతమంద ;
ప్రాకృత శక్తుల ప్రాభవ రీతుల
లొంగితి మోహపు లోతులరయ;
భోగ భాగ్యము లెన్నొ పొంది పల్సంపద
లార్జించి కష్టాల నలసి సొలసి
వృద్ధాప్యమందగ వృద్ధియై వైరాగ్య
సంపత్తి చేకూరె సాధుసరళి

తే. సంకుచిత చిత్త వృత్తులు సమసి పోయి
విశ్వ ప్రేమవిదితమగు వేళలోన
ఈవి జూపగ నొప్పరు ఇంట నెవరు
ముసలి కంకాళ పేటిక మూల్గు వినరు

## 21

సీ. సర్వము దూరమై సంపద లేకున్న
మనమున యేనాడు మనము తలచు
కోరాదు "వృద్ధుడు కొరగాని వ్యర్థుడ"
ని అసమర్ధడని, క నికర భాగ్య
లేశ నిషిద్ధుడౌలెమ్మని, యాతడు
పూసిన అనుభవ పూర్ణఘటము
జీవన సాఫల్య పావన సిద్ధుడు
ధర్మ మర్మ మెరుగు కర్మజీవి

గీ. తపము జేయగా నిలువీడి తరల లేదు
ఆలి నొడ్డి జూద మెపుడే నాడ లేదు
సకల భాగ్య మిల్లే యన్న సగటు మనిషి
వేళ మించిన వెలుగుపై వెగటు యేల?

## 22

సీ. పాదాల పారాణి పరవశించిన చోట
పండంటి బిడ్డల పంట నింపి
ఉద్యోగి గాతాను ఊర్లన్ని తిరగంగ
ఇల్లాలి పేరుతో ఇంటి నిలిపి
అత్త మామల సేవ, ఆడపడచుల నోమి
పిల్లలచదువుల ప్రీతి గరిపి
కర్రను నమ్మి తీగ ఎగబ్రాకి నటుల
భర్తయే ప్రాణమై బ్రతికి నాను

గీ. అన్ని రీతుల వృద్ధి యై ఆడ బ్రతుకు
నేదొ లేదను భావమ్ము ఎదను తాకు
జతగ లత వలె గాకుండ, బతక చేవ
గలియు చెట్టు కాలేదను వెలితి మిగిలె

## 23

సీ. అనుభవ మన్నది ఆధార పీఠిక
ఎన్నడైన మనిషి మన్న దగును
ఊహాతిశయమది ఊక వంటిదిగాదె
ఊది జూడదరిని ఉండబోదు
ఆచరించని మాట అడవిలో బాటగా!
ఎటకు గొంపోవునో ఎవడి కెఱుక
చేసి చెప్పెడి మాట చేతిలో సాక్ష్యంబు
పసిడి తుల్య మైన పచ్చి నిజము

గీ. ఇష్ట పడి పని చేయంగ కష్ట మైన
తుష్టి ఆ కష్టరేఖలు తుడిచి వేయు
ఇష్ట భావన ఇలనందు కష్ట తతిని
పరమ ఇంపుగ మా ర్చెడి పరుస వేది

## 24

సీ. మాతృ మూర్తి ఋణము మానవుడేనాటికి
తీర్చంగ తరమౌనె తీర్థ మేగి
పొగడంగ సాధ్యమా ప్రోదిగ జేయుచు
వర్ణించ గల్గెడి వాక్య తతుల
అంతటి విలువతో ఇంతిగా బ్రతుకుతు
కొడుకునే గంటిని కోర్కె తీర
కోడలే రావంగ కోటి యాశలు పుట్టి
కోరుతూ కట్నాలు పోరి పోరి

గీ. రాచి రంపాన పెట్టంగ రాచ పోరు
షాన ఉరి వేసుకొనిన దా సద్గుణవతి
తల్లి యనుమాటకీ పాపి తగదు తగదు
కూతువంటి కోడల్ని చంపి కుములు చుంటి

## 25

సీ. ఆట పాటల తోడ అలరారు వయసున
ఆడ మగల భేదమర్థ మయ్యె
తమ్ముని చదివించు తపన తో ఇంటిల్ల
పాది నా చదువుకి పాడె గట్టె
మంచి సంబంధము మించి పోరాదని
తారుణ్య గళ సీమ తాళి మెరిసే
సొగసు గత్తె వనుచు షోకిల్ల రాయుడు
పిల్ల పిల్లకు ఒళ్ళు గుల్లజేసె

గీ. వంట వార్పులు వడ్డన ఇంట గరిపి
బంధు వర్గపు బాధ్యత బయట నెరపి
రోజు రోజు కి రక్కుల రొష్టు పడుతు
అస్థి పంజర మైతిని అవ్వ పేర

## 26

సీ. కాలమెల్ల గడిచె కలలోని మాయయై
కంటికి కన రారు కన్నవారు
చిన్ననాటి హితులును చెల్లిపోయి రెపుడొ
తోడబుట్టినవారు తోడులేరు
పదవితో పొసగిన ప్రాభవ మదిలేదు
జవసత్వా లెనుకకు జరిగి రావు
ఉన్నదొక్కటి నీకు ఉనికియై నీదిగా
నిబ్బరంబుగ నిల్చి జబ్బుచరిచి

గీ. ఆత్మ విశ్వాస మొకటి ఆదు కొనును
వ్యాధు లెన్నైన రానిమ్ము ఆది గొనకు
మోద మొక్కటె ఎప్పుడు మోక్ష మనుచు
మసలు వానికి రాబోదు ముసలి తనము

## 27

సీ. తాత వైతివి నీవు తరముల భేదాన
కొంగ్రొత్త పోకడల్ కొలువు దీరి
నీకు తెలిసిన విద్య నీరసించెను గాన
మాట చెల్లని చోట మౌని రూపు
దాల్చగలుగువాడు ధన్యుడై ధర చెల్లు
తరము ధోరణి మార్చ తరము గాదు
బంధు బలగమున్న భావబలము లేదు
ఎందరున్నను చుట్టు ఏక ప్రాణి

గీ. కంటి చూపుతో శాసించు కరు కు దనము
కనక ధారలు కురిపించు కలిమి బలిమి
లేక ఈనాడు ఎవడును లెక్క గొనడు
వయసు మించిన విలువున్న భావమేది ?

## 28

సీ. పిలుపుకి పలుకని పిల్లలు పిల్లలు
కాదను ఆమాట కనగ నిజము
పిల్లలు వర్షపు జల్లులు, రువ్విన
జువ్వలు, గూటిన గువ్వలు కద
పిల్లలు విరిసిన మల్లెలు, కల్మష
మెరుగని నవ్వుల నురగలు కద
పిల్లలు కనుగొన ఎల్లలు ఎరుగని
ఉరుకుల పరుగుల తరగలు కద

గీ. బింక భావము మీరగ బొంక లేరు
టెంకి నందు యేముండని పెంకి వారు
వంశ వృద్ధికి దాల్చిన వటునిరూపు
ముదిమి పొత్తాన బాల్యము ముందుమాట

**-ః సమాప్తం ః-**